కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : శుక్రవారం, 7 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 63, పేజీలు 6, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

మెగా ఫ్యామిలీలో

పవన్ సెలబ్రేషన్

అన్నయ్య ఆశీర్వాదం తీసుకున్న పవన్ కళ్యాణ్

02

17నుంచి అమ్మవారి

తెప్పోత్సవాలు

02

ప్రత్యేక హోదాను... బాబు కోరేనా..?

విశాఖ ఉక్కు, అమరావతి రాజధాని నిర్మాణానికి నిధులు రాబడతారా..!

ఇకనుండి మారిన చంద్రబాబును చూస్తారు,
బ్యూరో క్రాట్లకు బదులుగా రాజకీయ పాలన

నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు ప్రాణాలిచ్చారు..
కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు

రాష్ట్ర ప్రయోజనాల కోసం పనిచేద్దాం
ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా కృషి
కేంద్రంతో సఖ్యంగా ఉంటూనే పనులు రాబట్టాలి
ఎంపిలకు నిరంతరం అందుబాటులో ఉంటా
కొత్తగా ఎన్నికైన ఎంపిలతో చంద్రబాబు సమావేశం



అమరావతి,జూన్6(నిఘా న్యూస్): మనమంతా కలసి పని చేస్తూ రాష్ట్ర ప్రయోజనాల కోసం కష్టపడదామని టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ఆ పార్టీ అధినేత చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం కోసం ఎంపిలంతా కేంద్రంతో ఎప్పుడూ పోరాడుతూనే ఉండాలన్నారు. అలాగే తానూ ఎంపిలతో నిరంతరం టచ్‌లో ఉంటానని హామీ ఇచ్చారు. టిడిపి నుంచి ఎంపికైన కొత్త ఎంపిలతో సమావేశం గురువారం అమరావతిలో జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎంపీలతో చంద్రబాబు మాట్లాడుతూ ఇకపై విరీరంతా మారిన చంద్రబాబును చూస్తారని అన్నారు. చంద్రబాబు మారరు. ఎవరి మాట వినరు అనే మాట ఇక వినిపించబోదని అన్నారు. ఇకపై తనను ఎంపీలు తరచూ కలుస్తూ ఉండాలని కోరారు. ఎంత బిజీగా ఉన్నా పక్కకు వచ్చి మరీ ఎంపీలతో మాట్లాడతానని అన్నారు. రాష్ట్రంలో ఇకపై బ్యూరోక్రాట్స్ పాలన ఉండబోదని పూర్తి రాజకీయ పాలన తెస్తామని అన్నారు. నేను బిజీగా ఉన్నా కూడా విరీతో మాట్లాడతాను. నాకోసం ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు మిగతా2లో..

ఈనెల 12న... ముఖ్యమంత్రిగా... చంద్రబాబు ప్రమాణ స్వీకారం

11న తెలుగుదేశం శాసన సభాపక్షం భేటీ
ప్రధాని మోడీ సహా పలువురు నేతల హాజరు
ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడి

02

స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం

స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని చెప్పిన ప్రధాని
జెపిసితో విచారణ జరిపించాలి
కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ జూన్ 6 (నిఘా న్యూస్): స్టాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోం మంత్రి చెప్పారని. ఈ విషయం ఆయనకు ఎలా తెలుసని ప్రశ్నించారు. ఇది స్టాక్ మార్కెట్లో అత్యంత పెద్ద స్కాం అన్నారు. స్టాక్ మార్కెట్ల విషయంపై మొదటి సారిగా ప్రధాని మోదీ మాట్లాడారన్నారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తమ విధులను మిగతా2లో..

ప్రధానితో పవన్ భేటీ

కుమారుడు అకీరా నందన్ పరిచయం

న్యూఢిల్లీ జూన్ 6(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెదేపా, జనసేన, భాజపా కూటమి జయకేతనం ఎగురవేయడమే గాకుండా.. జనసేన పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఘన విజయాన్ని సాధించింది. ఈ క్రమంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్డీయే కూటమి నేతల సమావేశానికి తన కుటుంబంతో సహా హాజరయ్యారు. సతీమణి అన్నా లెజినోవా కొణిదెలతో పాటు తన కుమారుడు అకీరా నందన్‌ను మిగతా2లో..

సిఎస్ జవహర్ రెడ్డి ఔట్

సెలవుపెట్టి వెళ్లిపోయినట్లు సమాచారం

సెలవుపై వెళ్లిన ఆర్థికశాఖ కార్యదర్శి రావత్
సలహాదారుల రాజీనామాలకు ఆదేశాలు
డిప్యుటేషన్ అధికారులపై నిర్ణయం పెండింగ్

అమరావతి జూన్ 6 (నిఘా న్యూస్): ఎపిలో ప్రభుత్వం ఏర్పాటుకు ముందే పలు కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్ ఆనయి. సెలవుపై వెళ్లాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డిని సాధారణ పరిపాలన శాఖ ఆదేశించింది. దీంతో ఆయన సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఈ నెలాఖరును ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ కూడా సెలవుపై వెళ్లారు. అనారోగ్య కారణాలతో లీవ్ పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. జవహర్‌రెడ్డి సెలవుపై వెళ్లిన నేపథ్యంలో వెంటనే కొత్త సీఎస్‌ను నియమించే అవకాశముంది. మరోవైపు ఇప్పటికీ రాజీనామా చేయని మిగతా2లో..

ఎన్నికల కోడ్ ఎత్తివేత

గవర్నర్ జస్టిస్ నజీర్‌తో ఎన్నికల అధికారుల భేటీ
కొత్తగా ఎన్నికైనా ఎమ్మెల్యేల జాబితా అందచేత

అమరావతి జూన్6(నిఘా న్యూస్): రాష్ట్ర శాసన సభకు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ జస్టిస్ నజీర్‌కు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ విరీనా అందచేశారు. ఈ మేరకు విరీనా నేతృత్వంలో భారత ఎన్నికల సంఘం ప్రిన్సిపల్ సెక్రటరీ అవినాష్ కుమార్, అదనపు సీఈవోలు పి. కోటేశ్వర రావు, ఎమ్.ఎన్. హరెంధిర ప్రసాద్, కేంద్ర ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ మిగతా2లో..

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 6(నిఘా న్యూస్): భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా మిగతా2లో..

టీడీపీ మురాల స్వైరవిహారం

ప్రభుత్వం ఏర్పడక ముందే దాడులు
పోలీస్ వ్యవస్థ నిస్తేజంగా మారింది
ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ ఆవేదన

అమరావతి జూన్ 6 (నిఘా న్యూస్): ఎపిలో కొత్త ప్రభుత్వం ఏర్పడక ముందే తెలుగుదేశం పార్టీ దాడులతో రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత భయానక వాతావరణం నెలకొందని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాక ముందే టీడీపీ మురాలు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. ఈ మేరకు గురువారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.'రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొంది. ప్రభుత్వం ఏర్పాటుకాకముందే మిగతా2లో..

లోక్‌సభలో... ప్రతిపక్ష నేతగా రాహుల్

ప్రతిపక్షాలు పుంజుకోవడంతో మారిన దేశ రాజకీయాలు

న్యూఢిల్లీ జూన్ 6(నిఘా న్యూస్): ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల మిగతా2లో..

ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో... గెలుపు బాటలో

తీన్మార్ మల్లన్న

రిటర్నింగ్ అధికారి తీరుపై బిఆర్ఎస్ అభ్యంతరం

నల్లగొండ జూన్6 (నిఘా న్యూస్): పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆధిక్యంలో తీన్మార్ మల్లన ఆధిక్యంలో ఉన్నారు. ప్రతి రౌండ్ లోనూ ఆధిక్యం ప్రదర్శించారు. అయితే రిటర్నింగ్ అధికారి ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నారని బిఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డి అభ్యంతరం చెప్పారు. నల్గొండ ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రం మిగతా2లో..

సింగరేణిని పరుగులు పెట్టిద్దాం

ప్రైవేటుతో పోటీపడేలా చేద్దాం
అధికారులకు సిఎండి బలరామ్ సూచన

హైదరాబాద్ జూన్ 6(నిఘా న్యూస్): రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై సింగరేణిలో పాలన పరుగులు పెట్టాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం సూచించారు. కోడ్ నేపథ్యంలో నిలిచిన సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగులకు అందించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి మిగతా2లో..

ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో... గెలుపు బాటలో తీన్మార్ మల్లన్న

(మొదటిపేజీ తరువాయి)

వద్ద గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితాల ప్రకటనలో అధికారులు అవకతవకలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ నేతలు ఆందోళన చేపట్టారు. రిటర్నింగ్ అధికారి ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. తమ అభ్యంతరాలు స్వీకరించిన తర్వాతనే కౌంటింగ్ మొదలుపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు ప్రక్రియను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతానికి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తి కాలేదు. నాలుగో రౌండ్ ఫలితం ఇంకా పెండింగ్‌లోనే ఉంది. కాగా, బీఆర్ఎస్ నేతలతో అధికారులు చర్చలు జరుపుతున్నారు. ఈ క్రమంలో ఆధిక్యంలో తీన్మార్ మల్లన్న ఉన్నారు. అయితే నల్గొండ కౌంటింగ్ కేంద్రంలో ఆర్వో తీరును నిరసిస్తూ రాకేశ్ రెడ్డి విరీడియాతో మాట్లాడారు. తన గెలుపును అడ్డుకునేందుకు ఓట్ల లెక్కింపులో అనేక అవకతవకలకు పాల్పడుతున్నారు. కౌంటింగ్ కేంద్రాల నుంచి తమ ఏజెంట్స్‌ను బయటకు పంపించేస్తున్నారు. ఏకపక్షంగా ఫలితాలు ప్రకటిస్తున్నారు. రౌండ్లు పూర్తయిన తర్వాత కనీసం తమ ఏజెంట్స్ వద్ద సంతకాలు కూడా తీసుకోవడం లేదు. ఆర్వోను కలిసేందుకు వెళ్తే పోలీసులు అడ్డుకుంటున్నారు. 3 గంటల పాటు ఆర్‌వో ఆఫీస్ వద్ద పడిగాపులు పడాల్సి వస్తుంది. 17 వేల పైచిలుకు మెజార్టీని 18 వేల పైచిలుకుగా ఏకపక్షంగా ప్రకటించారు. మూడో రౌండ్‌లో తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలి. ప్రజల తీర్పును శిరసావహిస్తాం. కానీ పారదర్శంగా కౌంటింగ్ జరపాలన్నది తమ డిమాండ్. ఒకే హాల్‌లో వెయ్యి ఓట్ల తేడా వచ్చింది. రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకువాలి. కౌంటింగ్ సజావుగా నిర్వహించాలని తమ డిమాండ్ అని ఏనుగల రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.

లోక్‌సభలో... ప్రతిపక్ష నేతగా రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మొగ్గ పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండియా కూటమితో కాంగ్రెస్ అనూహ్యంగా బలపడింది. 99 స్థానాలు సాధించి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ క్రమంలో లోక్‌సబలో ప్రతిపక్ష నేత ఎవర్న చర్చ సాగుతోంది. ఈ మేరకు ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగు తున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేనను ముందుండి నడిపించిన రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్లు వచ్చింది కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హోదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. ప్రతిపక్షనేత గట్టిగా ఉంటేనే లోక్‌సభలో వాణి వినిపించడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. కేబినేట్ హోదా కూడా వస్తుంది. ఈ క్రమంలో నాయకుడిగా ఎదుగేందుకు అవకాశం కూడా ఉంటుంది. రాహుల్ గాంధీయే విపక్ష నేతగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు కూడా కోరుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే...కాంగ్రెస్ పార్లమెంటరీ విరీటింగ్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ రాహుల్ గాంధీయే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నేను ప్రజలను ఓట్లు అడిగింది రాహుల్ గాంధీ పేరు చెప్పుకునే. లోక్‌సభలో ఆయనే ప్రతిపక్ష నేతగా ఉండాలి. ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలంతా ఈ ప్రతిపాదనకు మద్దతునిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏం నిర్ణయిస్తుందో వేచి చూస్తాం అని ట్వీట్ చేశారు.

టీడీపీ ముఠాల స్వైరవిహారం

(మొదటిపేజీ తరువాయి)

టీడీపీ ముఠాలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడికక్కడ గ్రామ సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికారపార్టీ ఒత్తిళ్లతో పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిపోయింది. వెరసి ఐదేళ్లుగా పటిష్టంగా ఉన్న శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రాష్ట్ర గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలని, ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ విరీడియా సైనికులకు తోడుగా ఉంటాం' అని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

ప్రధానితో పవన్ భేటీ

(మొదటిపేజీ తరువాయి)

సైతం దిల్లీకి తీసుకెళ్లారు. కూటమి నేతల భేటీ ముగిసిన అనంతరం ప్రధాని మోదీకి తన కుటుంబాన్ని పరిచయం చేశారు. ఈసందర్భంగా అకీరా ప్రధాని మోదీకి నమస్కరిస్తుండగా అతడి భుజంపై చేయి వేసి మోదీ మాట్లాడుతున్న ఫొటో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. ఎన్నికల ఫలితాలు ముగిసిన అనంతరం పవన్‌కల్యాణ్‌కు ఆయన సతీమణి హారతి ఇస్తున్న వీడియోలోనూ వెనక అకీరానే కనిపించాడు. ఆ తర్వాత తెదేపా అధినేత చంద్రబాబు వద్దకు వెళ్లినప్పుడు పవన్ అకీరాను తీసుకెళ్లారు. చంద్రబాబుకు పరిచయం చేయడమే కాకుండా, ఆయన కాళ్లకు నమస్కారం చేసి ఆశీర్వాదం తీసుకోమని సూచించారు. ఫలితాల రోజున ఆ ఫొటోలు విపరీతంగా వైరల్ అయ్యాయి.

ప్రత్యేక హోదాను... బాబు కోరేనా..?

(మొదటిపేజీ తరువాయి)

ప్రాణాలిచ్చారు. కత్తి మీద పెట్టినా జై టీడీపీ, జై చంద్రబాబు అన్నారు. అధికార పార్టీ ఒత్తిడికి ఎవరూ తలొగ్గలేదు. ఇకపై ప్రతి అంశాన్ని నేను వింటాను. నేనే చూస్తాను. ఇకపై రాజకీయ పరిపాలన ఉంటుంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు అంతా కలిసి పనిచేయాలి. అందరూ ఎవరి పరిధిలో వారు పనిచేయాలి. ఈ ఐదేళ్లు నేతలు, కార్యకర్తలు పడిన ఇబ్బందులు నాకు చాలా మనోవేదన కలిగించాయి నేతలు, కార్యకర్తల కష్టం, త్యాగం, కృషి వల్లే ఇవాళ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఈనెల 12 ప్రమాణ స్వీకారం చేస్తా. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలని టీడీపీ అధినేత చంద్రబాబు సూచించారు. ఎన్నికల్లో గెలిచినందుకు వారికి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో మంత్రివర్గ కూర్పు తెదేపాకు ఉన్న ప్రాధాన్యం తదితర అంశాలపై చర్చించారు. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు పార్టీ ఎంపీలతో చంద్రబాబు శుక్రవారం దిల్లీ వెళ్లనున్నారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి వారితో కలిసి హాజరుకానున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఎవరూ ఆకాశంలో విహరించొద్దని గెలిచిన ఎంపీలకు తెదేపా అధినేత చంద్రబాబు

స్పష్టం చేశారు. ప్రజలు నమ్మకంతో ఇచ్చిన విజయాన్ని బాధ్యతగా సమాజ సేవ చేసేందుకు వినియోగించాలని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలు పట్టించుకోని వైకాపా ఎంపీలు జగన్ కేసుల మాఫీ అజెండాతోనే దిల్లీలో పైరవీలు చేశారని ఆరోపించారు. రాష్ట్ర ప్రయోజనాలే మనందరి ప్రథమ కర్తవ్యం కావాలన్న చంద్రబాబు. అందుకు తగ్గట్టుగానే పార్లమెంట్‌లో కృషి చేయాలన్నారు. ముందు ప్రజాస్వామ్య వ్యవస్థల్ని గౌరవించాలి, ఆ తర్వాతే మనమని తెలిపారు. వ్యవస్థలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా, ఆ వ్యవస్థే తిరిగి కాటేస్తుంది అని గుర్తించాలన్నారు. పదవులు శాశ్వతం అని ఎవ్వరూ అనుకోవద్దని అన్నారు. సీఎంగా తన ప్రమాణ స్వీకారానికి మోదీని ఆహ్వానించానని, వచ్చేందుకు ఆయన సానుకూలంగా స్పందించారన్నారు.

అందుబాటులో ఉన్న పలువురు ఎంపీలు ఉండవల్లిలో జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశానికి ప్రత్యక్షంగా హాజరయ్యారు. ఇతర ఎంపీలు జూమ్ కాల్ ద్వారా టీడీపీపీలో పాల్గొన్నారు. ఎంపీలు అందరికీ చంద్రబాబు నాయుడు ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. రేపటి ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశానికి కూటమిలో భాగమైన టీడీపీ ఎంపీలు అంతా హాజరవ్వనున్నారు. నియోజకవర్గాల్లో ఉన్న ఎంపీలు నేటి రాత్రికి ఢిల్లీ చేరుకోనున్నారు. పార్లమెంటరీ భేటీ తర్వాత టీడీపీ ఎంపీలు విరీడియాతో మాట్లాడారు. మోదీ, చంద్రబాబు, పవన్ కృషి వల్లే భారీ విజయం నమోదైందని అన్నారు. తెలుగు ప్రజల్లో ఉన్న కసి కూడా భారీ విజయానికి కారణం అన్నారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీఏ కూటమితో ప్రయాణిస్తున్నామని అన్నారు. ఎన్డీఏ కూటమికే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు కావాల్సి ఉందని అన్నారు. సమావేశానికి అందుబాటులోని లేని ఎంపిలు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

ఈనెల 12న... ముఖ్యమంత్రిగా... చంద్రబాబు ప్రమాణ స్వీకారం

11న తెలుగుదేశం శాసన సభాపక్షం భేటీ

ప్రధాని మోడీ సహా పలువురు నేతల హాజరు

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడి

అమరావతి జూన్ 6(నిఘా న్యూస్) :తెలుగుదేశం శాసనసభాపక్ష సమావేశానికి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 11న టీడీఎల్పీ సమావేశం జరుగుతుందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, తాజాగా ఎమ్మెల్యేగా ఎన్నికైన నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. టీడీఎల్పీ సమావేశంలో చంద్రబాబుని శాసనసభాపక్ష నేతగా ఎన్నుకుంటామని చెప్పారు. ఆ నివేదికను గవర్నర్ కు పంపుతామని చెప్పారు. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం మర్నాడు జూన్ 12న ఉంటుందని అన్నారు. ఈనెల 11న టీడీఎల్పీ నేతగా చంద్రబాబుని ఎన్నుకుని గవర్నర్‌కు నివేదిక పంపుతామని

తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు గోరంట్ల బుచ్చయ్యచౌదరి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం 12న ఉంటుందని వెల్లడించారు. ప్రమాణ స్వీకారానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల నేతల్ని ఆహ్వానిస్తున్నా మన్నారు. ఒడిశా సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమాలకు మోదీ,చంద్రబాబు వెళతారని తెలిపారు. ఓటమి చూశాక కూడా జగన్ తీరు మారలేదని విమర్శించారు. అసహనంతో తెలుగుదేశం శ్రేణులపై దాడుల్ని ప్రేరేపిస్తూ తామేదో దాడులు చేస్తున్నట్టు అసత్య ప్రచారాలు చేస్తున్నారని బుచ్చయ్య చౌదరి మండిపడ్డారు. చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా వివిధ పార్టీల అధినేతల్ని ఆహ్వానిస్తున్నట్లు బుచ్చయ్య చౌదరి చెప్పారు. ఇటు చంద్రబాబు ప్రధాని మోదీ ప్రమాణ స్వీకారానికి హాజరవుతారని చెప్పారు. ఇంకా ఒడిశా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి కూడా చంద్రబాబు వెళ్తారని బుచ్చయ్య చౌదరి వెల్లడించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ఈ ఎన్నికల్లో దారుణ ఓటమి చవి చూసినప్పటికీ ఆయనలో ఎలాంటి మార్పు రాలేదని బుచ్చయ్య చౌదరి విమర్శించారు. ఓడిపోయాననే అక్కసుతో జగన్ మోహన్ రెడ్డి ఇంకా టీడీపీపై తన ఆగ్రహాన్ని వెళ్లగక్కుతున్నారని అన్నారు. అసహనంతోనే పదే పదే టీడీపీ శ్రేణులపై దాడులకు ప్రేరేపిస్తున్నారని తాము దాడులు చేస్తున్నట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.

సిఎస్ జవహర్ రెడ్డి ఔట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. త్వరలో మరిన్ని కీలక నిర్ణయాలు వెలువడే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఐఏఎస్ అధికారుల పోస్టింగ్ లలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి పదవీకాలం జూన్ నెలాఖరుకు ముగుస్తున్న నేపథ్యంలో కొత్త సీఎస్‌గా విజయానంద్‌ను నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. 1992 బ్యాచ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ గత ప్రభుత్వంలో కొన్ని రోజులు అదనపు సీఎస్‌గా వ్యవహరించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన విజయానంద్ ఉమ్మడి రాష్ట్రంలో నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో కలెక్టర్‌గా, ఏపీ ట్రాన్స్ కో , ఏపీ జెన్ కో సీఎండీగా పనిచేశారు. రాష్ట్ర విభజన తదుపరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎనర్జీ, ఐటీ మంత్రిత్వ శాఖల ముఖ్యకార్యదర్శిగా పనిచేయడంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈవోగా బాధ్యతలు నిర్వహించారు. విజయానంద్ ప్రస్తుతం ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఇదిలావుంటే

బుధవారం చంద్రబాబును సీఎస్ జవహర్ రెడ్డి, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జూన్ 12న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీంతో కొత్త ప్రభుత్వం కొలువు తీరనుంది. మరోవైపు జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించిన పలువురు కీలక ఐఏఎస్ అధికారులు సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఇక గత ప్రభుత్వంలో సీఎస్ జవహర్ రెడ్డి జగన్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. అలాగే విశాఖపట్నంలో జరిగిన భూ కుంభకోణంలో ఆయన కుమారుడు ప్రమేయం ఉన్నట్లు జనసేన పార్టీ నాయకుడు మూర్తి యాదవ్ ఘాటైన విమర్శలు చేశారు. ఆ విమర్శలకు సీఎస్ జవహరెడ్డి సైతం స్పందించారు. అనంతరం విశాఖ వేదికగా జరిగిన భూ కుంభకోణంపై సీఎస్ జవహర్ రెడ్డికి మూర్తి యాదవ్ పలు ప్రశ్నలు సంధించారు. వీటికి సమాధానం చెప్పాలంటూ సీఎస్ జవహరెడ్డికి సవాల్ విసిరారు. ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌కు డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త ప్రభుత్వం రానున్న దృష్ట్యా డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులను రిలీవ్ చేయకూడదని నిర్ణయించింది. డిప్యుటేషన్‌పై వచ్చిన అధికారులు రిలీవ్ చేయాలని ఇప్పటికే పలువురు అధికారులు దరఖాస్తు చేసుకున్నారు. డిప్యుటేషన్‌పై వచ్చిన వారిపై గతంలో తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఇకపోతే రాష్ట్రంలో టీచర్ల బదిలీలపై ఎన్నికల కోడ్‌కు ముందు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేశారు. ఎలాంటి బదిలీలు చేపట్టవద్దని డీఈవోలను ఆదేశించారు. ఈ మేరకు పాఠశాల విద్యా కమిషనర్ ఎస్.సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలకు ముందు మొత్తం 1800 మంది టీచర్లను బదిలీ చేయాలని గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. సీఎం పేషీలోని కొందరు అధికారుల ఒత్తిడితో పైరవీలు, సిఫార్సులు జరిగాయని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

సింగరేణిని పరుగులు పెట్టిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని ఆదేశించారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

ప్రస్తుతం ప్రైవేటు రంగంతో పోటీ పడేలా మన సామర్థ్యాలను, ఆలోచనా విధానాలను మార్చుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి వ్యాపార విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని అందరు అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగా సకాలంలో నిర్వహించగలిగితే సంస్థను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెట్టవచ్చని సీఎండీ ధీమా వ్యక్తం చేశారు. సంస్థ చేపట్టిన ప్రాజెక్టులు, కొత్త కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి 25కు పైగా అనుమతులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సవిరీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఉత్పత్తి, రవాణాలపైనే నెలవారీగా సవిరీక్షలు నిర్వహించడం జరిగిందని.. ఇకపై ఇతర విభాగాల పనితీరుపైనా నెలవారీగా సవిరీక్ష నిర్వహించడం జరుగుతుందని సీఎండీ బలరాం తెలిపారు. ఆయా విభాగాలకు అప్పగించిన పనుల పురోగతిని నెలవారీగా తెలుసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ముఖ్యంగా పని గంటల వినియోగంతోపాటు మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, లక్ష్య సాధన పట్ల నిర్లక్ష్యం చూపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఆయా విభాగాల పనితీరులో మెరుగుదల కనిపించకపోయినా.. అప్పగించిన పనులను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అదే సమయంలో సంస్థ ఉన్నతికి అంకిత భావంతో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఉత్పత్తితోపాటు సంక్షేమం, రక్షణకు యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రక్షణ విషయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగానికి ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎండీ గుర్తు చేశారు. కంపెనీ అభివృద్ధికి ఇచ్చే మంచి సూచనలను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

స్టాక్ మార్కెట్‌లో భారీ కుంభకోణం

(మొదటిపేజీ తరువాయి)

దుర్వినియోగం చేశారన్నారు. జూన్ 3 పెరిగిన స్టాక్ మార్కెట్లు, జూన్ 4న పడిపోయా యన్నారు. ఎన్నికల అనంతరం విరీడియా తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే విషయంలో మోదీ ప్రమేయం ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 20 కోట్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్ట్ చేశారన్న ఆయన మోసాలపై జెపిసి విచారణ జరగాలని అన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లకు ఎగ్జిట్‌పోల్స్‌కు ఏమైనా సంబంధం ఉందా ఎగ్జిట్ పోల్స్ చేసిన వారికి బీజేపీతో సంబంధం ఉందా.. స్కాక్ మార్కెట్ల పడిపోవడంతో ఇన్వెస్టర్లు 30 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ ఇంటర్నల్ సర్వేలో 220 సీట్లు వస్తాయని ముందే వారికి తెలుసన్నారు. ఎన్నికల తరువాత షేర్లు పెరుగుతాయని ప్రధానిమోదీ, హోం మంత్రి అమిత్ షా పదే పదే ఎందుకు చెప్పాల్సి వచ్చిందని రాహుల్ ప్రశ్నించారు.

మెగా ఫ్యామిలీలో పవన్ సెలబ్రేషన్

అన్నయ్య ఆశీర్వాదం తీసుకున్న పవన్ కళ్యాణ్

హైదరాబాద్ జూన్ 6(నిఘా న్యూస్): మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో జనసేన విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. తమ్ముడు గెలవడంతో కుటుంబం అంతా ఆనందలో మునిగితేలింది. పిఠాపురం ఎమ్మెల్యేగా గెలిచిన జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మెగాస్టార్ చిరంజీవి ఘన స్వాగతం పలికారు. తమ్ముడు పవన్ అన్న చిరంజీవి పాదాలకు నమస్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు. చిరు కూడా తమ్ముడిని ఆలింగనం చేసుకుని అభినందించారు. గురువారం సాయంత్రం హైదరాబాద్ లోని చిరంజీవి నివాసానికి తన భార్య, కొడుకుతో కలిసి పవన్ వెళ్లారు. ఈ సందర్భంగా పవన్‌కు మెగా ఫ్యామిలీ గ్రాండ్ వెల్‌కమ్ చెప్పింది. ఎమ్మెల్యేగా గెలిచాక తొలిసారి పవన్, చిరంజీవి దగ్గరకు వచ్చారు. పవన్ కు పూలమాల వేసి గ్రాండ్ వెల్ కమ్ చెప్పారు చిరంజీవి. కేక్ కట్ చేసి మెగా ఫ్యామిలీ సెలబ్రేట్ చేసుకున్నారు. జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చిరంజీవి నివాసానికి చేరుకుని టపాసులు కాల్చారు. ఈ సెలబ్రేషన్స్ కు సంబంధించిన వీడియో సోషల్ విరీడియాలో ట్రెండ్ అవుతోంది. జూన్ 4న మంగళవారం వెలువడిన ఏపీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ 100 శాతం స్ట్రైక్ రేటుతో పోటీ చేసిన 21 అసెంబ్లీ స్థానాలు, 2 లోక్ సభ స్థానాల్లో ఘన విజయం సాధించింది. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఈ ఎన్నికల్లో 164 అసెంబ్లీ స్థానాలతో పాటు 21 ఎంపీ సీట్లను కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. కూటమి విజయంలో పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో నాగబాబు పాల్గొన్నారు.

17నుంచి అమ్మవారి తెప్పోత్సవాలు

తిరుపతి,జూన్6(నిఘా న్యూస్): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాల సందర్భంగా ఆర్జిత సేవలను రద్దు చేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. జూన్ 17 నుంచి 21వ తేదీ వరకు ఐదు రోజుల పాటు తెప్పోత్సవాలు జరుగనున్నాయని వివరించారు. ప్రతిరోజు సాయంత్రం 6.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు అమ్మవారు పద్మసరోవరంలో తెప్పలపై విహరించి భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. జూన్ 17న మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు సుందరరాజ స్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారని వెల్లడించారు. జూన్ 20న రాత్రి 8.30 గంటలకు గజవాహనం, 21న రాత్రి 8.30 గంటలకు గరుడ వాహనసేవను ఘనంగా నిర్వహించనున్నామని వివరించారు. ఈ సందర్భంగా ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం , ఊంజల్‌సేవ, జూన్ 21న లక్ష్మీ పూజను రద్దు చేశామని పేర్కొన్నారు.

ఎన్నికల కోడ్ ఎత్తివేత

(మొదటిపేజీ తరువాయి)

సంజరు కుమార్, జాయింట్ సీఈవో ఎ.వెంకటేశ్వరరావు, సెక్షన్ ఆఫీసర్ రవీందర్ కుమార్ తదితరులు గురువారం రాజ్ భవన్‌లో రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కలిసారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన శాసన సభ్యులుగా జాబితాను అందజేశారు.ఏపీ అసెంబ్లీని రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 174 ప్రకారం మంత్రివర్గం సిఫార్సు మేరకు ఏపీ శాసనసభను రద్దు చేస్తూ నోటిఫికేషన్ విడుదలైంది. ఏపీలో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. టిడిపి 135, జనసేన 21, బిజెపి 8 అసెంబ్లీ స్థానాల్లో గెలుపొందాయి. వైకాపా 11 స్థానాల్లో విజయం సాధించింది. దీంతో కొత్త ప్రభుత్వం కొలువుదీరేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రిగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

రానున్న ఎన్నికల్లో బీజేపీదే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత

వైశాఖ అమావాస్యను పురస్కరించుకుని విద్యానగర్ లో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పారిశుధ్య కార్మికులకు అల్పాహారం, మజ్జిగ వితరణ చేశారు.విశేషమైన రోజుల్లో తాము పేదలకు అన్నదానం,అల్పాహారం వితరణ చేస్తుంటామని, ఆకలి తీరిన తర్వాత వారి కళ్ళల్లో కనిపించే తృప్తి,వారి నోటి నుండి వచ్చే ఆశీర్వాదం తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రమణ,లలిత,మాధవి తదితరులు పాల్గొన్నారు.

-విద్యానగర్, జూన్ 6 (నిఘా న్యూస్):

కాలభైరవుని ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే

ఉప్పల్, జూన్ 6 (నిఘా న్యూస్): ఉప్పల్ భగాయత్ లోని కాలభైరవ స్వామి గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్వామివారి పూజలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలభైరవ స్వామి ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరినట్లు ఆయన తెలిపారు. కాలభైరవ స్వామిని పూజిస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి కమిటీ షామీర్పేట వినోద్ రెడ్డి, కంచమీది శివయ్య, ఉపేందర్, భాషపల్లి నిరంజన్ చారి, ఉప్పల్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, జెట్ట కిశోర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కాడిగే శేఖర్, ఏమండ్ల రాం రెడ్డి, అలెగ్జాండర్, గొరిగే ఐలేష్, సురేష్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కెసిఆర్ ను కలిసిన మామ అల్లుడు

ఉప్పల్, జూన్ 6 (నిఘా న్యూస్): ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి, మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

శ్రీ శివశంకర దేవాలయంలో అన్నదానం

ఉప్పల్, జూన్ 6 (నిఘా న్యూస్): ఉప్పల్లోని శ్రీ శివశంకర మహామ్మాయి దేవాలయంలో వైశాఖ మాస అమావాస్య సందర్భంగా శ్రీ మహామ్మాయి దేవి ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ సభ్యులు ఉప్పోజి బలవంత చారి,బిక్ష పతి,రాజు గొపాల్ చారి,పల్లెర్ల గోపి,చోల్లెటి బ్రహ్మ చారి,శ్రీనివాస్,శ్రీధర్,రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు లాలుకోట వెంకటా చారి, గౌతమ్,శామిర్ పేట హనుమంతు రెడ్డి,పి.రామేశ్, మామిడ్ల బాల్ రాజు, సురేష్,నర్సింహ చారి,మహేష్ చారి,ప్రకాశ్, ఎసురి యాదగిరి,బట్కురి వెంకటేశ్, బజారు వేణు గౌడ్, అనిల్ రెడ్డి,రాం ప్రకాష్,రాజు తురయి దాస్, రమేష్ చారి,గుముడెల్లి క్రిష్ణ,సంతొష్,సాయి,నర్సింగ్ రావు, మల్లేశ్, సుత్తి రెడ్డి,పాపయ్య గౌడ్,శివ కుమార్,ముదిగొండ రావి, అంజిరెడ్డి, కృష్ణ,చారి,శ్రీనివాస్ రావు, బాల్ రాజు, కృష్ణ, మొహన్,క్రిష్ణ రెడ్డి,పసుపు నెటి రమేష్,పవన్ కుమార్, వెంకటేశ్, భవాని శంకర్ సాయిరాం సంతోష్ తదితర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముస్తాబాద్ లో ప్రారంభమైన బడి బాట

ముస్తాబాద్, జూన్ 6 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర జిల్లా విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు బడిబాట కార్యక్రమం పలు గ్రామాలలో ప్రారంభమైందని మండల నోడల్ అధికారి రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు,వసతులు, నాణ్యమైన విద్యా బోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలుపుతూ విద్యార్థుల సంఖ్యను పెంచేలా గ్రామాల్లో బడిబాట ప్రచారం నిర్వహిస్తున్నారు. చదువుకు ఇబ్బంది కలగకుండా అన్ని తరగతుల పాఠ్యపుస్తకాలు సకాలంలో ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు ఉండవని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి పద్మకల, బుచ్చిరెడ్డి, ఆనందం, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, సత్యం, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

ఈటల సమక్షంలో బిజెపిలో చేరిన నేతలు

చిలుకానగర్, జూన్ 6 (నిఘా న్యూస్): తెలంగాణ ఉద్యమ నాయకుడు బడుగు బలహీన వర్గాల గొంతుక భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో 2024 పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజ్గిరి నియోజకవర్గం నుండి ఈటెల రాజేందర్ 3,91,475 ఓట్లతో భారీ విజయం సాధించిన సందర్భంగా ఉప్పల్ కన్వీనర్ దేవసాని బాలచందర్ ఆధ్వర్యంలో పలు డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో పెద్ద సంఖ్యలో గురువారం భారీ కన్వాయితో ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిలుకా నగర్ బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులను ఎంపీ ఈటల రాజేందర్ పార్టీ కండువా వేసి బీజేపీలోకి ఆహ్వానించారు. వాసు పాండుచారి ఉపేందర్ రెడ్డి, నితీష్ జైన్ తోపాటు బిఆర్ఎస్ నుండి కె.రామచందర్, కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లేష్ ముదిరాజ్ తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పాల్వంచ విఠల్, శామీర్పేట్ చంద్రయ్య, బసాపతి చంద్రశేఖర్, ఆలే నరేందర్, దర్గా కృష్ణ, ముత్యాల కృష్ణారెడ్డి, తాటికంటి కిరణ్, లావణ్య, మమత మాధవి, కిషన్ నవీన్, సిహెచ్ బ్రహ్మచారి, అరుణ్ కే.లక్ష్మణ్ రవీందర్ ముదిరాజ్ లక్ష్మణ్ ముదిరాజ్ ప్రసాద్ సిహెచ్ గోపి మోహన్ వై.శ్రీనివాస్ శ్రీశైలం శ్రీకాంత్ మహేష్ మదన్ పండు శ్రీరామ్ అభినష్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో పండుగ చేసుకున్న పవన్ అభిమానులు

ఖమ్మంటౌన్, జూన్ 6 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అదినేత పవన్ కళ్యాణ్ తోపాటు పోటీ చేసిన అన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించడం హర్షించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ వీరాభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు పవన్ కళ్యాణ్ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎ.మల్లికార్జున్ నాయుడు మాట్లాడుతూ ఏ అధికారం లేనప్పుడే ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత పవన్ కళ్యాణ్ కు ఉందని కొనియాడారు. తొలిసారి ఎమ్మెల్యేగా గెలవడం తన నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని అన్నారు. ఎన్నికల్లో ప్రజకు ఇచ్చిన హామీలు ఖచ్చితంగా అమలు చేస్తారని లేదంటే కాలర్ పట్టుకుని నిలదీయమని స్వయానా పవన్ కళ్యాణ్ చెప్పడం తన నిబద్ధతను చాటుకున్నారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన జనసేన సైనికులు, కార్యకర్తలు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.చంద్రయ్య, ఎస్.వెంకన్న, వి.శ్రీనివాస్, పి.కోటి, ఏ.శ్రీనివాస్ సురేష్, డి.శేఖర్, సదాశివం దామోదర్ రెడ్డి, పెవిలియన్ గ్రౌండ్ నందు కరాటే కోచింగ్ తీసుకుంటున్న చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న అమావాస్య అన్నదానం

తూప్రాన్, జూన్ 6 (నిఘా న్యూస్): పేదల ఆకలి తీరుస్తున్న అమావాస్య అన్నదానం ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని ముఖ్య కేంద్రాలలో అమావాస్య అన్నదానం సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఐ వి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి తూప్రాన్ మున్సిపల్ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా తెలిపారు. తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రమైన సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద చంద వీరయ్య చందా లక్ష్మణరావు పేరుతో వారి కుమారులు చంద్ర శ్రవణ్ కుమార్ చందా వికాస్ గుప్త ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం నిర్వహించడంతో ప్రజలు అన్నదానాన్ని స్వీకరిస్తున్నారని అన్నారు. పూర్వీకుల పేరున ఆర్య వైశ్యులు అన్నదానం నిర్వహించడం దేశంలోనే ప్రథమమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజలు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అన్నదానం నిర్వహించిన దాత చంద వికాస్ గుప్తను నారాయణ గుప్తా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, ఐ వి ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కంటాల రాజేశ్వర్ గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోవూరు శ్రీనివాస్ గుప్తా అమావాస్య అన్నదానం కమిటీ చైర్మన్ ఉప్పల నాగరాజు ఆర్యవైశ్య యూత్ అధ్యక్షులు దేవత శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి నేతి సాగర్, పట్టణ ఐ వివిఎఫ్ అధ్యక్షులు ఉప్పల అశోక్ గుప్త, ఐవిఎఫ్ యూత్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, కోడి ప్యాక నాగరాజు గుప్తా, వైశ్య సంఘం నాయకులు దేవత రాజుల గుప్తా, సంతోష్ కుమార్, మాలే కుమార్, భాస్కర్, నగేష్, చందా నారాయణ, బుక్క విజయ్, కోడిప్యాక లక్ష్మణరావు, గబ్బుల సిద్ధి రాములు, గంప రఘుపతి, రమేష్, పట్టణ ఆర్యవైశ్య సభ్యులు ఐవీఎస్ సభ్యులు పాల్గొన్నారు.

ఈటలను కలిసిన కార్పొరేటర్ బండారు

రామంతపూర్, జూన్ 6 (నిఘా న్యూస్): లోక్ సభ ఎన్నికలలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిజెపి ఎంపీగా 3.90 లక్షల పై చిలుకు మెజారిటీతో గెలుపొందిన ఈటెల రాజేందర్, ఆయన సతీమణి ఈటెల జమున లకు రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు బండారు వెంకటరావు ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్ కార్యకర్తలతో ఈటల నివాసంలో రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి శాలువాతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ముత్తినేని జగదీశ్వర్ రేవు నరసింహ కురుమ, రామంతపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, వులుగొండ నారాయణ దాస్, కందకట్ల దయానంద రెడ్డి, వేముల తిరుపతయ్య, దామోదర కామేష్,శైలేందర్, దేవా,అల్లాడి నిరంజన్ గౌడ్, వంగాల సంతోష్ గుప్తా, పడిగం నగేష్, తమ్మలి రవి, మహిళా నాయకురాలు తాళ్ల మంగ గౌడ్, అంబటి భాగ్యలక్ష్మి, అరుణ, వీణ ,సుధా తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

మెదక్ జిల్లా లోక్ సభ ఎన్నికల్లో భాజపా నామ మాత్రపు గెలుపేనని నామ మాత్రపు మెజార్టీయేనని నిజమైన గెలుపు కాంగ్రెస్ కు దక్కిందని కాంగ్రెస్ పార్టీ మల్కాపూర్ యువ నాయకుడు మన్నె తిరుపతి అన్నారు. బిఆర్ఎస్ బిజెపి చీకటి ఒప్పందం వల్ల కాంగ్రెస్ ఓడిపోయిందని అన్నారు. బిజెపి కోసం బిఆర్ఎస్ ఆత్మ బలిదానం చేసుకుందని మల్కాపూర్ యువ నాయకుడు అన్నారు.

- తూప్రాన్, జూన్6(నిఘా న్యూస్):

ఉపాధ్యాయ కుటుంబంలో మెరిసిన ఆణిముత్యం

రాయచోటి, జూన్ 6 (నిఘా న్యూస్): నీట్ యూజీ (ఎంబీబీఎస్) 2024 ఫలితాలలో అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం, చౌటపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న బండపల్లి మధుసూదన్ రెడ్డి కుమార్తె బండపల్లి నేహా రెడ్డి నీట్ యూజీ (ఎంబీబీఎస్) 2024 ఫలితాలలో ఆలిండియా ఈ డబ్ల్యూ ఎస్ కోటలో 1651 వ ర్యాంక్ సాధించింది. ఈమె తల్లి బండపల్లి మేఘన హౌస్ వైఫ్. విజయ వాడలోని శ్రీగోస్ లైట్స్ కాలేజీలో లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకుని కృషి పట్టుదలతో 670 మార్కులు సాధించి అటు తల్లిదండ్రులు, తనకు బోధించిన ఉపాధ్యాయ బృందానికి గర్వకారణమైంది. జూన్ నెలలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిలింగ్ కోటాలో (ఎయిమ్స్ కాలేజీల్లో) సీట్ సంపాదిస్తానని, ఎంబీబీఎస్ తర్వాత చిన్న పిల్లల వైద్య నిపుణురాలు అవుతానని ఆకాంక్షను వ్యక్తం చేసింది. నేహా రెడ్డి పదవ తరగతి రాయచోటి శ్రీ చైతన్య పాఠశాలలో ఇంటర్మీడియట్ విజయవాడ శ్రీ చైతన్య గోశాలలో చదివింది.ఈ సందర్భంగా బండపల్లి నేహారెడ్డిని, ఆమె తల్లిదండ్రులను శ్రీ చైతన్య విద్యాసంస్థల సిబ్బంది, పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

షాలిని యూనివర్సిటీకి వరల్డ్ ర్యాంకింగ్స్ లో స్థానం

హైదరాబాద్ జూన్ 6 (నిఘా న్యూస్): 14సంవత్సరాల టైమ్స్ హైయ్యర్ ఎడ్యుకేషన్ (టీహెచ్ఈ) ర్యాంకింగ్స్ ద్వారా షాలిని యూనివర్శిటీ నంబర్ వన్ స్థానం సాధించిన కొద్ది సమయంలోనే దేశంలోనే నంబర్ వన్ ప్రైవేట్ యూనివర్శిటీగా ప్రతిష్టాత్మకమైన ర్యాంకింగ్ ఏజెన్సీ ఐన క్వాక్ క్యురెల్లీ సైమండ్స్(క్యూఎస్) ద్వారా వరల్డ్ యూనివర్శిటీస్ ర్యాంకింగ్స్-2025లో ర్యాంక్ సాధించిందని షాలిని యూనివర్సిటీ ఫౌండర్, ఛాన్స్ లర్ ప్రొఫెసర్ పీకే అతుల్ ఖోస్లా గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కెమిస్ట్రీ, ఫిజిక్స్, అస్ట్రానమీలో సైమగో ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానంలో ఉండటంతో పాటు దేశంలోనే ఉత్తమమైన యంగ్ ప్రైవేట్ యూనిర్శిటీగా ర్యాంక్ సాధించిన ఈ రెండు గుర్తింపులు కీర్తి కిరీటంగా వచ్చిందన్నారు.

తాగు నీటి నల్లాలో మురికి నీరు

సమస్యను పరిష్కరించేందుకు అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటన

బాగ్అంబర్పేట్, జూన్ 6(నిఘా న్యూస్): బాగ్ అంబర్ పేట్ గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురు వీధిలో గురువారం ఉదయం కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కాలనీలో గత కొంతకాలంగా కలుషితమైన నీరు సరఫరా అవుతుంది. మంచి నీటిలో మురుగునీరు కలవడంపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తూ అధికారులు నీటి సమస్య మూల కారణం కోసం వెతుకుతున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మా వెంకటరెడ్డి కాలనీలో పర్యటించి సమస్యలు వెంటనే పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బి.వెంకట్ రెడ్డి,వాటర్ వర్క్స్ డీజిఎం విష్ణువర్ధన్ రావు మేనేజర్ మాజీద్ వర్క్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, స్థానికులు మిర్యాల శ్రీనివాస్, రాకేష్, ఆనంద్ యాదవ్, శేఖర్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను తరిమి కొడదాం

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మేము సైతం పోస్టర్ ఆవిష్కరణ

బాగ్లింగంపల్లి. జూన్ 6(నిఘా న్యూస్): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ ఆధ్వర్యంలో పర్యావరణ హిత ప్రతిజ్ఞ, పర్యావరణ పరిరక్షణ కొటేషన్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కౌన్సిల్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్సీ హెచ్ రంగయ్య మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని తీవ్ర ఇబ్బందులకు గురి చేసే వస్తువు సింగిల్ యూజ్ బ్యాగులని, వాటిని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. మిగిలిన ఆహారపదార్థలను ఈ ప్లాస్టిక్ సంచుల్లో ఉంచి పడవేయడం వల్ల మూగ జీవాలు తిని ప్రాణాలు కోల్పోతున్నాయని అన్నారు. అంతేగాక ఆయా సంచుల్లో ఉండిపోయిన వ్యర్థాల కారణంగా భూ ఉపరితలం దుర్గంద మయంగా మారుతుందని, నీటి వనరులు మనుగడ కోల్పోయే పరిస్థితులు నెలకొన్నాయాన్నారు. దీనివల్ల ప్రకృతిలో జీవవైవిధ్యం దెబ్బతింటుందన్నారు. అందుకే ప్లాస్టిక్ ప్రమాదాన్ని వివరించి కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో అక్కడి మానవ సమూహాలతో స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించి ఈ పోస్టర్ ఆయా సంస్థల ప్రధాన గేటు వద్ద అంటించేలా కార్యక్రమాలు రూపొందించామన్నారు.

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులుగా భారీ మెజార్టీతో విజయం సాధించిన తెలంగాణ ఉద్యమ నేత, ఎంపీ ఈటల రాజేందర్ ను గురువారం బిజెవైఎం రాష్ట్ర నాయకులు తెలంగాణ సంపత్ కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

-ఉప్పల్, జూన్ 6 (నిఘా న్యూస్):

బక్కని నర్సింలును సన్మానించిన నేతలు

షాద్ నగర్/నందిగామ, జూన్ 6 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ బావుటా ఎగురవేసిన చంద్రబాబు నాయుడుకు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ వ్యవహారాల కార్యదర్శి బక్కని నర్సింలును గురువారం నందిగామ మండల నేతలు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బక్క నర్సింలును సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లెల్ల బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ వంకాయల రాం రెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, లింగం, తుమ్మల నరసింహులు యాదవ్ తదితరులు ఉన్నారు.

బిఆర్ఎస్ నేతకు ఎమ్మెల్యే నివాళులు

గోల్నాక, జూన్ 6 (నిఘా న్యూస్): గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు చెన్నగారి నర్సింగ్ ముదిరాజ్ తండ్రి చెన్నగారి కృష్ణ ముదిరాజ్ బుధవారం రాత్రి మృతి చెందారు. అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిఆర్ఎస్ నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, ఆర్కే బాబు, రెడ్డపాక రాము, లక్ష్మణ్ గౌడ్ తదితరులు దివంగత కృష్ణ పార్థివ దేహాన్ని సందర్శించినివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం హర్రాస్ పెంట హిందూ స్మశాన వాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియలు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

చేవెళ్ల ఎంపీని సన్మానించిన ఎమ్మార్పీఎస్

రాజేంద్రనగర్, జూన్ 6 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ళ బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజారిటీ సాధించిన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో పూల మాలలు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ నేతలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని గతంలో ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ హామీని నెరవేర్చేందుకు ఈ అంశాన్ని మోడీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చొరవ చూపాలని కొండాను కోరడం జరిగిందన్నారు. రత్నం చిట్టిబాబు కే.రమేష్ మద్దిలేటి మాదిగ జిల్లా ఇన్చార్జీలు ఆర్.బాబు కే.శంకర్రావు మాదిగ పి.నరసింహ మాదిగ తదితరులు సన్మానించి వారిలో ఉన్నారు.

ఎమ్మెల్యే చిర్రికి టిడిపి నేతల సన్మానం



జీలుగుమిల్లి, జూన్ నెల 6 (నిఘా న్యూస్): జీలుగుమిల్లి మండలంలోని దర్భగూడెం తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మన సాంబశివరావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు గురువారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్ప గుచ్చాలు పూల బొకే ఇచ్చి ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారం రావడానికి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృషిచేసిన జనసేన నాయకులు టిడిపి కార్యకర్తలు నాయకులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అక్కిశెట్టి బలరాము, గంగిరెడ్డి, కొప్పుల నాగయ్య,కారం సుజాత,గుర్రం మధు, కొర్స దుర్గారావు, ఇ.వెంకటేష్, బి.చిరంజీవి, జాలా రాజు, బి.రాంప్రసాద్, బొర్రా సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డికి వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ ప్రతినిధి బృందం

వనపర్తి, జూన్ 6 (నిఘా న్యూస్): వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి శానిటేషన్ పేషెంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రి కార్మికులకు మూడు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న అంబియన్స్ ఏజెన్సీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐటియుసి ప్రతినిధి బృందం గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు టి.మేఘారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ ఏజెన్సీ పై విచారణ పేరుతో ఆస్పత్రి కార్మికుల వేతనాలు అందించడంలో తీవ్రమైన అలసత్వం ప్రదర్శిస్తున్నారని అన్నారు. సంబంధిత అంబియన్స్ ఏజెన్సీ నిర్వాహకులను అనేక పర్యాయాలు అడుగుతున్న దాటా వేసే సమాధానం చెబుతున్నారని అన్నారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే కార్మికుల జీవనం సాగేది ఎలా అని అన్నారు. కార్మికులు స్థితి అదకత్తెరలో పోకలా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ నెల వరకు వేతన బడ్జెట్ విడుదల చేసిన కార్మికులకు వేతనాల తిప్పలు తప్పడం లేదని అన్నారు. విచారణకు, వేతనాలకు సంబంధం లేకుండా తక్షణమే వేతనాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వనపర్తి జిల్లా అధ్యక్షులు శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి జే.రమేష్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు కురుమయ్య, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడలో నిలిచిపోయిన అభివృద్ధి

- కార్పొరేషన్ ఏర్పడి నాలుగేళ్లయినా కానరాని అభివృద్ధి జాడ
- వాన నీటిలో కూర్చొని ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నేతలు

మేడిపల్లి, జూన్ 6 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పీర్జాదిగూడ నుండి పర్వతపూర్ ఆగిపోయిన రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తక్షణమే రోడ్డు పనులు మొదలు పెట్టాలని కోరడం జరిగినది. తరచు వాహన చోదకులు ప్రమాదానికి గురవుతూ చనిపోతున్నారని, అస్పత్రుల పాలవుతున్నారని, రానున్న వర్షాకాలం దృష్ట్యా వరదల నుండి విముక్తులను చేయుటకు ఎస్ఎన్ డి పి పనులను, రోడ్లను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని అన్నారు. కార్పొరేషన్ అధికారులు ప్రజల నుండి టాక్స్ లు వసూలు చేయటంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధి పనులు చేయటంలో చూపలేకపోతున్నారన్నారు. అసంపూర్తిగా ఉన్న రోడ్లు, నాళాలు, స్థానిక ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ప్రజల కష్టాలను గత కొన్ని నెలలుగా పట్టించుకోకుండా విదేశాలలో విహారా యాత్రలకు వెళ్లి ఆనందిస్తూ ప్రజల కష్టాలను గాలికి వదిలేశారన్నారు. ఇప్పటికైనా పాలకులు విహార యాత్రలు మాని ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, రమేష్, నగేష్, బండి శ్రీనివాస్, వంగూరి పరమేష్, మధుకర్, రవియాదవ్, నరేష్, ప్రభంజన్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 1 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జూన్ 6 (నిఘా న్యూస్): జూన్ 9న జరిగే గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ, వానాకాలం పంట సాగు పై గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఏర్పాటు చేసిన 17 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు, బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఉదయం 9 గంటల నుండి10 గంటల వరకు పరీక్ష కేంద్రంలో అనుమతించడం జరుగుతుందని, ఉదయం 9.30 నుండి అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకు, అభ్యర్థులను స్క్రీనింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలో తీసుకురావడానికి అనుమతి లేదని, జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచెవిధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. పరీక్షల ప్రధాన పరిశీలకునికి తప్పా ఏ ఒక్కరూ పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్ తో వెళ్ళడానికి వీలు లేదని చెప్పారు. వనపర్తి జిల్లాలో అవసరమైన మేరకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ఇప్పటికే టాస్క్ఫోర్స్ బృందం ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. రైతులకు నకిలీ విత్తనాలపై అప్రమత్తత, వ్యవసాయ మెలుకువలపై అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం పంటలపై వివరిస్తూ సకాలంలో మంచి వర్షాలు కురిస్తే నాణ్యమైన విత్తనాలు, సరిపడ ఎరువులు అందుబాటులో ఉన్నందున రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. లేబుల్ లేని, ప్యాకింగ్ లేని పత్తి విత్తనాలు కొనకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రూపు 1 ప్రిలిమినరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని అందుకు అవసరమైన పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్లను మంజూరు చేయించండి

ఎమ్మెల్యేకు చైతన్య నగర్ బస్తీ వాసుల వినతి

హౌలాలి, జూన్ 6 (నిఘా న్యూస్): హెచ్ బి కాలనీ మీర్పేట్ చైతన్యనగర్ స్లమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డిని గురువారం కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి వారి సమస్యలను ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. చైతన్య నగర్ బస్తీవాసులు గత 60 యేండ్ల నుండి అక్కడే నివాసం ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నామని, అ స్థలం లో ఇప్పుడు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిఉన్నాయని, ప్రస్తుతం 50 కుటుంబాలు సొంత ఇల్లు లేక అద్దెఇండ్లలో ఉంటూ కిరాయి కట్టలేక ఇబ్బంది పడుతున్నామని, 50 కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మేల్యే సానుకూలంగా స్పందించి తమ సమస్యలపై సంబందిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు వన్నె జంబు, ఉపాధ్యక్షులు శాంతాల నరసింహ, ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప, నాగరాజ, మహేష్, శివయ్య, బుజ్జి, పోచమ్మ, కన్నెమ్మ, జ్యోతి, మునెమ్మ, వెంకట రాణి, నాగమ్మ, రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవకుడు ఎమ్మెల్యే బీర్ల

ఘనంగా అయిలయ్య జన్మదిన వేడుకలు

బోడుప్పల్, జూన్ 6 (నిఘా న్యూస్): నిరంతర ప్రజా సేవకుడు బీర్ల ఐయిలయ్య అని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప అన్నారు. ఈ మేరకు గురువారం యాదగిరి గుట్టలో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు పరస్కరించుకోని ఆయన నివాసంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు,పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున్న పాల్గొని పుష్పగుచ్చాలు అందిచి, శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన వేడుకల్లో ప్రజాప్రతినిధులు నియోజకవర్గం నాయకులు, అభిమానులు,కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన అభివృద్ధిని సాధిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో బీర్ల ఐయిలయ్య ఇలాగే ప్రజలకు సేవ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మరాటి మత్స్యగిరి, తెలంగాణ సిద్దు, చిందం రాజు, సాయి కుమార్,తోటకూర క్రాంతి కుమార్, తోటకూర అనిల్,బీదని కుమార్,ఆసర్ల మిథున్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కృష్ణమూర్తి

దేవరుప్పుల, జూన్ 6 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలవర్తి సోమయ్య అనారోగ్యంతో మరణించగా గురువారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన దేవరుప్పుల మండల మాజీ అధ్యక్షుడు,పిఎసిఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్. వారి దేవరుప్పుల కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలుకూరి నరసయ్య,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్,పాము యాకన్న,కార్పోతుల నరసయ్య,కారు పోతుల శీను,రాసాల మల్లయ్య,రెడ్డి రాజుల కిష్టయ్య,కారు పోతుల మహేందర్,కొండ్రెడ్డి కృష్ణారెడ్డి,చింత ఎల్లయ్య,ఉప్పుల బాబు,కొంగ అశోక్,తోటకూరి హనుమంతు,చింత మదర్,చింత ఇస్తారి,కారు పోతుల వెంకన్న,రెడ్డి రాజుల ఎల్లప్ప,తోటకూరి రమేష్,గొడిశాల శ్రీను,కారు పోతుల యాకస్వామి,పత్తేపురం శేఖర్,కారు పోతుల సతీష్,గొడిశాల రాజు,రెగటి సోమన్న,తోటకూరి మహేష్,లొడంగి రాజు,కారు పోతుల నరేష్,ఉప్పుల రాములు, ఉప్పుల ప్రకాష్, బోనగిరి శ్రీను,చిలుకూరి ఉమేష్,కారు పోతుల సురేష్, లోడింగి యాకన్న,ఉప్పుల యాకస్వామి,ఉప్పుల బాబు,ఉప్పుల సిద్దు, కందుకూరి సాయి,తదితరులున్నారు.

మంగల్ పెట్‌లో నేడు కాంగ్రెస్ ర్యాలీ

నారాయణఖేడ్, మే 6 (నిఘా న్యూస్): జహీరాబాద్ పార్లమెంట్ నుండి సురేష్ శెట్కార్ గెలుపొందడంతో నారాయణఖేడ్ లోని మంగల్ పేట్ దుర్గమ్మ మందిరం నుండి శివాజీ చౌక్ వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది. కనుక ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవరెడ్డి పాల్గొంటారు ముఖ్య అతిథులు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి చంద్రశేఖర్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, బాన్సువాడ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగుల రవీందర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ పాల్గొంటారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ అభిమానులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో విజయోత్సవ ర్యాలీలో పాల్గొనాలని సురేష్ శెట్కార్ ఒక ప్రకటనలో కోరారు.

ప్రజల పక్షాన పోరాడుతాం: గుడివాడ

విశాఖపట్నం, జూన్ 6 (నిఘా న్యూస్): ప్రజల పక్షాన పోరాటాలకు మేము ఎల్లప్పుడూ సిద్ధమేనని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాల్సిందేనన్నారు. చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయకుండానే కొన్నిచోట్ల వైసిపి నేతలపై తీవ్రమైన దాడులు విధ్వంసం జరుగుతున్నాయి. వీటిపై కొత్త ప్రభుత్వం ఆలోచించాలి. ఏపీకి విశాఖ కీలకం, ఎన్డీఏ ప్రభుత్వం దృష్టిపెట్టాలని గుడివాడ అమర్నాథ్ సూచించారు.

ఉపాధి పనుల నిలిపివేత అన్యాయం

అచ్చుతాపురం, జూన్ 6 (నిఘా న్యూస్): అచ్యుతాపురం మండలం లోని ఉపాధి హామీ పనులు నిలుపుదల చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము అన్నారు. గురువారం ఉపాధి కూలీలతో సమావేశమై మాట్లాడారు. జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రతి కుటుంబానికి వంద రోజులు పనులు కల్పించాలని ఇక్కడ అర్ధాంతరంగా పనులు నిలిపి వేయడం అన్యాయమని తెలిపారు. తక్షణమే అధికారులు జోక్యం చేసుకొని ఉపాధి పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు.

మన్నికగా ఉండేలా విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టాలి

జిల్లా కలెక్టర్ విపి.గౌతమ్

ఖమ్మం, జూన్ 6 (నిఘా న్యూస్): ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో బాగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ పై అవగాహన సదస్సు

మధిర, జూన్ 6 (నిఘా న్యూస్): పట్టణంలోని లోక్ అదాలత్ పై హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ సభ్యులు కోట వెంకట్ మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, చెల్లని చెక్కుల కేసులు, భార్యా భర్తల మధ్య తగాదాలు వంటి కేసులు, యాక్సిడెంట్ కేసులు పరిష్కారం అవుతాయని తెలిపారు. లోక్ అదాలత్ వలన సమయము, డబ్బు, మన పిల్లల భవిష్యత్తు కూడా బాగుంటుందని అన్నారు. ముఖ్యంగా రుణ వసూలు కేసులలో సులభ వాయిదాల రూపంలో కూడా అప్పు చెల్లించేలా రాజీ పడవచ్చని అవగాహన కల్పించారు. ఈ సదస్సులో హెచ్.ఆర్.యఫ్ రాష్ట్ర,జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్లు కన్నెపోగు వెంకటేశ్వర్లు (కె.వి.ఆర్), యశోద, అంగన్వాడీ టీచర్లు రాణి, ఝాన్సీ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో బిజెపి కృతజ్ఞతా సభ

వరంగల్, జూన్ 6 నిఘా (నిఘా న్యూస్): వరంగల్ ఉమ్మడి జిల్లాలో గురువారం మహబూబాబాద్ పార్లమెంట్, నర్సంపేట నియోజకవర్గంలో జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో లోక్ సభ బిజెపి అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గారితో కలిసి పాల్గొన్న వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అనంతరం రవికుమార్ మాట్లాడుతూ. నర్సంపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గతంతో పోల్చుకుంటే ఓటు బ్యాంకులో ఎంతో పురోగతిని సాధించినట్లు తెలుస్తోంది. ఆరు నెలల క్రితం జరిగిన శాసనసభ ఎన్నికలలో 3 వేల లోపు ఓట్లు సాధించగా ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఎండలు సైతం లెక్కచేయకుండా భారత ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో 24 వేల పైన ఓట్లను సాధించిన ప్రతి ఒక్క నాయకుడికి కార్యకర్తలకి కృతజ్ఞతలు తెలియజేశారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఏడు అసెంబ్లీలలో నర్సంపేట నియోజకవర్గానికి అత్యధిక ఓట్లు బిజెపి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం లో విజయం సాధిస్తుందని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఇదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతిఒక్క నాయకుడు, కార్యకర్తలు కృషి చేస్తే రానున్న మండల స్థాయిలో జడ్పిటిసి, ఎంపీటీసి లు గ్రామస్థాయి సర్పంచుల ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతుందని అన్నారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహులు,మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ రామ్ చందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ కౌన్సిలర్లు, నియోజకవర్గ మండల ఇన్చార్జీలు, అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ పనులపై కలెక్టర్ సమీక్ష

నారాయణపేట, జూన్ 6 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ హర్ష, మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా వారం రోజుల్లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవోలు ఎంపీలు, మిషన్ భగీరథ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్ని నివాసాలకు మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లు ఉన్నాయో ? ఇంకా ఎవరికైనా కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందా, కొత్తగా ఇళ్ళు కట్టుకునే వాళ్లకు ఇవ్వాల్సిన కనెక్షన్లు ఎన్ని ఉన్నాయని వివరాలతో కూడిన పూర్తి సమాచారంపై జిల్లావ్యాప్తంగా సర్వే చేపట్టాలని సూచించారు. ఈ సర్వే ను మొక్కుబడిగా చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని, కుటుంబ సభ్యుల తో పాటు అదార్ నెంబర్, కులం, మహిళా,పురుషుల వివరాలు, అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించిన ఫోటోలను యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తిచేసే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ మిషన్ భగీరథ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని, మిషన్ భగీరథ ఇంజనీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, ఇంచార్జీ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, అన్ని మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

నీట్ లో ప్రతిభ కనబరిచిన గ్రీష్మితకు అభినందనలు

వరంగల్, జూన్ 6 (నిఘా న్యూస్): వరంగల్ నగరంలోని రంగశాయిపేటకు చెందిన దామెరకొండ గ్రీష్మిత జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ ప్రవేశ పరీక్షలో సత్తా చాటింది. రంగశాయిపేట యాదవ నగర్ కు చెందిన దామెరకొండ నిరంజన్, భార్గవి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. రెండో కుమార్తె అయిన గ్రీష్మిత చిన్న నాటి నుంచి చదవులో ముందుండేది. పదోతరగతిలో పదికి పది జీపీఏ సాధించి అందరి మన్ననలు పొం దింది. తాజాగా జాతీయ స్థాయి మెడికల్ ఎంట్రెన్స్ అయినా నీట్లో 720 మార్కులకు గాను 664 మార్కు సాధించింది. తాను సాధించిన మార్కులను గాంధీ, ఉస్మానియా వైద్య కళాశాలల్లో సీటు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది. గ్రీష్మిత సోదరి సైతం జేఈఈలో ఉన్నతమైన ర్యాంకు సాధించి వరంగల్ నిట్లో చదువుతోంది. చదువులో రాణించి తల్లిదండ్రులకు, పురిటి గడ్డకు పేరు ప్రతిష్ఠలు తీసుకొస్తున్న గ్రీష్మితకు గురువారం స్థానికులు కాకతీయ సేవా సమితి అధ్యక్షులు బిట్ల సుధాకర్ సేవాసమితి అధ్యక్షుడు మండల నరసింహా రాములు బొల్లేపల్లి రాజు, కత్తెరపల్లి వేణు, మిత్ర పరపతి సంఘం అధ్యక్షుడు చిగిరి కుమార్, వీరభద్ర పరపతి సంఘం అధ్యక్షుడు బక్కి వీర సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదే మల్లేశం సుభాష్ చంద్రబోస్ పరపతి సంఘం అధ్యక్షుడు శంకేసి శ్రీనివాస మూర్తి, బక్కి శ్రీధర్, షేర్ల అనిల్ కుమార్, నాగపురి శ్రీనాథ్, కర్రే రాజ్ కుమార్, బక్కి నాగేందర్,బత్తిని వీరభద్రయ్య గౌడ్, కొంతం మోహన్,బక్కి రంజిత్, రావుల నరేష్, మజ్జిగ జగన్, మచ్చ కుమారస్వామి గూడూరి తిరుపతి రెడ్డి, మునుకుంట్ల యాకయ్య, లక్ష్మీ గణపతి పరస్పర సహకార సంఘం అధ్యక్షుడు బూర సంతోష్, తదితరులు గ్రీష్మితకు తదితరులు అభినందనలు తెలిపారు.

చరితార్థుడు చంద్ర రాజేశ్వర రావు

సిపిఐ నేత బాగం

ఖమ్మం, జూన్ 6 (నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) చరితార్థుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని ఆయన తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర పోషించిన సిఆర్ ఉద్యమ చీలిక సమయంలో సీపిఐకి దన్నుగా నిలిచారని జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. దేశ వ్యాప్తంగా పేద ప్రజలకు భూమి దక్కాలని చారిత్రాత్మక భూ పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని హేమంతరావు తెలిపారు. పాలకులు ఎవరైనా ప్రజల పక్షాన పోరాటాలు నడిపిన చరిత్ర చంద్ర రాజేశ్వరరావు ది అన్నారు. నిస్వార్థపరుడిగా ఖ్యాతిగడించారని, అంకిత భావం కలిగిన కమ్యూనిస్టుగా పేరొందారని ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలన్నారు. దేశం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని తెలిపిన హేమంతరావు దేశ ప్రజలు మరోసారి మత రాజకీయాలను తిరస్కరించారని ఆయన తెలిపారు. అయినా మోడీ, అమితా లాంటి విధ్వంస నాయకులకు తగు సమాధానం చెప్పే రీతిలో ప్రజా పోరాటాల నిర్మాణం జరగాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లి ఏసు, ఇటికాల రామకృష్ణ, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

సెట్ బ్యాక్ లేకుండా... పంచాయతీ భవన నిర్మాణం

నిధులు ఆపాలని ఇంజనీరింగ్ కార్యాలయంలో పిర్యాదు

టిపిసిసి ఎన్ ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్

ముస్తాబాద్, జూన్ 6(నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామ పంచాయతీ నూతన భవనం(జిం2) సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణ పనులు చేపట్టి అసంపూర్తిగా పనులు ఆగిపోయాయి. ఈ సందర్భంగా తోట ధర్మేందర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈ విషయంపై ఫిర్యాదు చేసి వినతి పత్రం అందరుజేశారు. వినతి పత్రంలో పేర్కొన్న విషయం ప్రకారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఈజీఎస్, సిడిపి ద్వారా నిధులు మంజూరు కావడం జరిగింది. ప్రధాన రహదారి పక్కన ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మాణం చేపట్టడం జరిగిందని దర్మేందర్ ఆరోపించారు. సదరు కాంట్రాక్టర్ మాజీ సర్పంచ్ గౌతమ్ రావును వివరణ కోరగా వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదని పేర్కొన్నారు. అసంపూర్తిగా నాణ్యత లేకుండా భవన నిర్మాణం జరిగిందని తెలిపారు. నూతన భవనం పనులు సెట్ బ్యాక్ చేసేవరకు వరకు దీనికి సంబంధించిన నిధులను నిలుపుదల చేయగలరని అదేవిధంగా నాసిరకంగా కడుతున్న నిర్మాణ పనులపై కఠిన చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు

వలిగొండ, జూన్ 6 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ వారితోపాటు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబతిని మత్స్య స్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రవణ్, కోశాధికారి చింత కింది కృష్ణ, ఎలుగల శ్రీనివాస్, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల నమ్మకమే పెట్టుబడి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, జూన్ 6 (నిఘా న్యూస్): వినియోగదారుల మన్ననలను పొందుతూ వారికి అందుబాటులో అన్ని రకాల వాహనాలను వాటి ధరలను ఉంచాలని స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. జనతా ఆటో మొబైల్స్ ప్రొప్రైటర్ మహమ్మద్ షేక్ ఫయాజ్ తన 3 వ జనతా ఆటో మొబైల్స్ బ్రాంచ్ షోరూంను అత్తాపూర్ సిఖ్ చౌని లో ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసి టీఆర్ఎస్ సీనియర్ లీడర్ షేక్ మతిన్ మహమ్మద్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రెండు జనతా ఆటో మొబైల్ షోరుములను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచి వారికి సేవలందిస్తున్నారని నూతనంగా తన మూడవ షోరూంను సిక్ చౌనీ ప్రాంతంలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. మున్ముందు ఇంకా మరెన్నో ఇలాంటి షోరూములను ఏర్పాటు చేసి ప్రజలకు చేరువవ్వాలన్నారు.

ఘనంగా కాంగ్రెస్ నేత కోట జన్మదిన వేడుకలు

మధిర, జూన్ 6 (నిఘా న్యూస్): మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ కోట రాంబాబు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబుతో కేక్ కట్ చేయించిన ఐదు మండలాల ముఖ్య నాయకులు అయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,డాక్టర్ రాంబాబు సుఖ సంతోషాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ వేడుకల్లో ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చావా వేణు,పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, పాటిబండ్ల సత్యంబాబు, దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ,ఎర్రకుంట రమేష్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బిజెపి బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలు

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్ సురేందర్ ముదిరాజ్

మేడ్చల్, జూన్ 6 (నిఘా న్యూస్): రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాల వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారని కానీ నైతిక విజయం కాంగ్రెస్ అభ్యర్థులదే అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కోఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచుల ఫోరం అధికార ప్రతినిధి సురేందర్ ముదిరాజ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటేనని పార్లమెంట్ ఎన్నికల్లో రుజువైందన్నారు. ఈ విషయం తమ ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో తెలియజేశారని ఇప్పుడు బహిరంగంగా నిరూపించ బడిందని సురేందర్ ముదిరాజ్ అన్నారు. బిఆర్ఎస్ బిజెపిని గెలిపించడానికి బలహీనమైన అభ్యర్థులను రంగంలోకి దింపి ఓట్లను బిజెపికి వేయమని తమ నాయకులకు చెప్పిందని, బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే కవితకు బెయిల్ ఇచ్చేలా అంతర్గత ఒప్పందం చేసుకున్నారని రాష్ట్రంలో ఎనిమిది స్థానాల్లో బిజెపి గెలవడానికి బిఆర్ఎస్ తమ అంతర్గత ఒప్పందం ప్రకారం సంపూర్ణ సహకారం అందజేసిందని సురేందర్ ముదిరాజ్ అన్నారు. బిజెపి బిఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటై పని చేసినా కానీ ప్రజల ముఖ్యమంత్రి ప్రజా పాలన అందించే తీరును బట్టి రేవంత్ రెడ్డి పనితీరును మెచ్చుకొని ఎనిమిది స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులను ప్రజలు లక్షల మెజార్టీతో కాంగ్రెస్ ని గెలిపించారని ఇది రెండు పార్టీలకు చెంపపెట్టు అని ప్రజలు అంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ తుడిచి పెట్టుకుపోయిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కాంగ్రెస్ నాయకులకు పేరుపేరునా సురేందర్ ముదిరాజు కృతజ్ఞతలు తెలిపారు.

నగర వాసులకు అలర్ట్

పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్, జూన్ 6 (నిఘా న్యూస్): నగరంలోని పలు ప్రాంతాలకు శుక్రవారం ఉదయం ఆరు నుంచి మరుసటి రోజు ఆరు గంటల వరకు నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని వాటర్‌బోర్డు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని లింగంపల్లి, పటాన్‌చెరు, ఈఎస్ఐ కమాన్ తదితర ప్రాంతాల్లో ఉన్న 900 ఎంఎం డయా పీఎస్సీ పైపులైన్‌కు జంక్షన్ పనులు చేపడుతున్నారు. ఈ పనులు శుక్రవారం ఉదయం ఆరు నుంచి శనివారం ఉదయం ఆరుగంటల వరకు 24 గంటలపాటు జరగనున్నాయి. దీంతో అపరేషన్ మెయింటనెన్స్ 8, 9డివిజన్లలో నీటి సరఫరాలో అంతరాయం కలుగనుందని, పటాన్‌చెరు, ఆర్సీ పురం, అశోక్‌నగర్, జ్యోతినగర్, లింగంపల్లి, చందానగర్, గంగారం, మదీనాగూడ, హఫీజ్ పేట్, డోయెన్స్‌కాలనీ, ఎస్‌బీఐ ట్రైనింగ్ సెంటర్, బీహెచ్ఈఎల్ ఫ్యాక్టరీ, టౌన్‌షిప్, హెచ్‌సీయూ, పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతవాసులకు అంతరాయం తలెత్తుందని అధికారులు తెలిపారు.

కాంగ్రెస్ విజయంలో... రేవంత్ పాత్ర సున్నా..!

- రేవంత్ ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్గిరిలో తరిమికొట్టారు
- గెలిచిన ఎనిమిది మంది ఎంపీలలో స్థానిక జిల్లా నేతలదే కీలక పాత్ర
- ఖమ్మంలో పొంగులేటి ప్రాబల్యం
- వరంగల్ లో కడియం పలుకుబడి
- నల్గొండలో జానారెడ్డి, భువనగిరిలో కోమటిరెడ్డి పాత్ర కీలకం
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్

నాంపల్లి, జూన్ 6 (నిఘా న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గణనీయంగా పడిపోయిన, ఓడిపోయిన, పారిపోయిన వ్యక్తి ఎవరంటే అది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యేనని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డా.ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో కామారెడ్డి నుంచి ఓడిపోయారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి అయ్యారు. తాను ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టారు. తన సొంత జిల్లా అయిన మహబూబ్ నగర్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 8స్థానాలు గెలిస్తే, ఆ విజయంలో రేవంత్ రెడ్డి పాత్ర నామమాత్రమేనని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో కాంగ్రెస్ గెలిచిందంటే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖాతానే, నల్గొండలో విజయానికి కారణం జానారెడ్డి బలమే కారణమని.. భువనగిరిలో కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రభావం వల్ల కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. వరంగల్లో కొంతకాలం క్రితం కాంగ్రెస్లో చేరిన కడియం శ్రీహరి కున్న రాజకీయ బలంతోనే కాంగ్రెస్ గట్టెక్కింది. పెద్దపల్లిలో వెంకటస్వామి కుటుంబానికి చెందిన వ్యక్తి పోటీలో ఉండటమే కారణమని విశ్లేషించారు. అంతేకాని ఏ పార్లమెంటు నియోజకవర్గంలోనూ రేవంత్ రెడ్డి పాత్ర లేదంటూ, అసలు ఆయన ప్రభావమే లేదంటూ ఎన్విఎస్ఎస్ ప్రభాకర్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి, దుస్థితి ఇలా ఉందంటూ సెటైర్లు విసిరారు. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి కామారెడ్డిలో ఓడిపోయినా, కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రిని చేసింది. రాష్ట్రంలో కల్తీ విత్తనాలతో, విద్యుత్ కొరతతో రైతులు సతమత మవుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. విత్తనాల కోసం బారులు తీరి లైన్లు కడుతున్న దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తూనే, సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా పాలనపై, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. బీఆర్ఎస్ పుణ్యం వల్లనే బీఆర్ఎస్తో కాంగ్రెస్ కు ఉన్న సంబంధాలు, అనుబంధం వల్లే కాంగ్రెస్ 8 సీట్లలో గెలుపొందిందంటూ ఆరోపించారు. పార్లమెంటు ఎన్నికలు తన పాలనకు రెఫరండం అంటూ రేవంత్ ప్రకటించారు. అసలు తన వల్ల కాంగ్రెస్ పార్టీకి గెలుపే సాధ్యం కాలేదు. అటువంటి వ్యక్తులు నరేంద్ర మోదీని విమర్శించడం సిగ్గుచేటంటూ నిప్పులు చెరిగారు.

జలమండలిలో అవినీతి అధికారుల తిష్ట

- ఏళ్ల తరబడి సీట్లను వదలని వైనం
- బదిలీ జరిగినా మళ్లీ అదే పోస్టులో కి రాక
- సిబ్బంది బదిలీలో నిర్లక్ష్యం, అధికారులపై అనుమానాలు

హైదరాబాద్, జూన్ 6(నిఘా న్యూస్): హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ (జలమండలి)లోని వివిధ డివిజన్ల పరిధిల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది ఏళ్ల తరబడి ఒకే చోట తిష్ట వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జలమండలిలోని సెక్షన్లు, డివిజన్లు, సర్కిళ్లు, ప్రధాన కార్యాలయంలో జనరల్ పర్సన్ ఎంప్లాయిస్ నుంచి మొదలు కుని సీజీఎంలు, డైరెక్టర్ల వరకు 121స్థాయిల్లో కలిపి వందలాది మంది అధికారులు సిబ్బంది పని చేస్తున్నారు. అంతే కాకుండా మరో పన్నెండు వందల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పని చేస్తున్నారు. అధికారులు గాని సిబ్బంది గాని ఏళ్ల తరబడి ఒకే చోట పని చేయరాదని నిబంధన ఉంది. మూడేళ్లకు పైగా ఒకే చోట విధులు నిర్వహించే ఉద్యోగులు, సిబ్బందిని తప్పని సరిగా నగరంలోని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాల్సి ఉంటుంది. అయితే ఇతర ప్రభుత్వ శాఖల మాదిరి జలమండలిలో ఈ నిబంధన అమలు కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. జలమండలిలో పనిచేసే జీఎం, డీజీఎం, మేనేజర్ స్థాయి అధికారులు నిబంధనల ప్రకారం మూడు, నాలుగేళ్లకు బదిలీ అవుతున్నారు. కాని బోర్డులో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీజీలు, ఎస్పీలు తదితర సూపర్ జనరల్ పర్సన్ ఎంప్లాయిస్, జీపీలు (జనరల్ పర్సన్ ఎంప్లాయిస్) తదితర ఉద్యోగులకు బదిలీలు ఉండటం లేదనే విమర్శలు ఉన్నాయి. ప్రధానంగా వర్క్ ఇన్స్పెక్టర్లు,మీటర్ రీడర్లు, మీటర్ ఇన్స్పెక్టర్లు, సీవరేజ్ ఉద్యోగులు ఒకే చోట డివిజన్లు, సెక్షన్లలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. ఓకే డివిజన్ ఒకే సెక్షన్ లో ఉద్యోగులు, సిబ్బంది ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తుండటంతో వీరు ఆడింది ఆటగా పాడిందే పాటగా కొనసాగుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ఏళ్ల తరబడి ఇక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది తమపై అధికారుల ఆదేశాలను సైతం ఖాతరు చేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

వీరు విధి నిర్వహణలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫైరవీలకు పెద్ద పీఠ వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా డబ్బులు తీసుకుని అక్రమ సీవరేజ్, నల్లా కనెక్షన్లు ఇప్పించడంలో కిందిస్థాయి ఉద్యోగులు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఓకే సెక్షన్ లో ఏళ్ల తరబడి తిష్ట వేసిన లైన్ మెన్ లు,మీటర్ రీడర్ల అవినీతికి హద్దువద్దు లేకుండా పోయిందనే ఆరో పణలు ఉన్నాయి. అయితే జల మండలి ఉన్న తాధికారులు అడప గడప అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగులు, సిబ్బందిపై వేటు వేసిన కొద్దికాలానికే వారు తిరిగి యధా స్థానంలో పోస్టింగ్ తెచ్చుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జలమండలిలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్

ఉద్యోగులు రెండున్నర దశాబ్దాలకు పైగా వివిధ విభాగాల్లో పనిచేస్తూ పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. అలాగే కొంతమంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులైతే మొత్తం సాంకే తిక పరిజ్ఞానాన్ని తమ గుప్పిట్లో పెట్టుకుని తాము లేనిదే పనులు ముందుకు సాగవనే ధోరణితో వ్యవహరిస్తున్నట్లు తెలిసింది. కొంతమంది ఉద్యోగులు, సిబ్బంది అనుభవం, అర్హతను పక్కన బెట్టి తమ వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని జలమండలి ఉన్నతాధికారులకు ఫిర్యా దులు అందిన వీరిని బదిలీ చేయడానికి సాహసించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పకైనా కాంగ్రెస్ ప్రభుత్వం, జలమండలి ఉన్న తాధికారులు స్పందించి తగినచర్యలు తీసుకుని, బోర్డులో పారదర్శకంగా పనులు జరిగేలా చూడాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

సీలింగ్ భూముల్లో స్వర్ణ గిరి దేవాలయం

- దేవాలయ సమీపంలోని రైతులకు తీవ్ర అన్యాయం
- పంట పొలాల్లోంచి రహదారి నిర్మించిన దేవాలయ యాజమాన్యం
- దేవాలయం పేరుతో వ్యాపారం చేస్తున్న వైనం
- జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్

భువనగిరి, జూన్ 6 (నిఘా న్యూస్): గతంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతుల నుంచి మానేపల్లి రామారావు వారి కుటుంబ సభ్యులు దౌర్జన్యంగా భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేసి స్వర్ణగిరి దేవస్థానం నిర్మించి ప్రైవేట్ వ్యాపారం చేస్తున్నారని భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ప్రైవేట్ వ్యక్తులతో నిబంధనలకు విరుద్ధంగా రవాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి చుట్టుపక్కల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. జాతీయ రహదారిపై వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందులకు గురి చేస్తూన్న ప్రైవేటు ఆలయ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్, దళిత నాయకులు బట్టు రామ చంద్రయ్య జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి మండలం పగిడిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో ఎల్లమ్మ ఆలయం సమీపంలో ఉన్న అసైన్డ్ భూమిని అప్పటి రాజకీయ,ఆర్థిక పలుకుబడితో మానేపల్లి రామారావు వారి కుటుంబ సభ్యులు రైతుల నుంచి తక్కువ ధరకు తీసుకుని స్వర్ణగిరి ఆలయం నిర్మించి అక్కడ వీక్ ఎండ్ వచ్చే భక్తులకు వాహనాలకు సరైన సందు లేకుండా ట్రాఫిక్ నియంత్రణలో నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ వ్యక్తులచే ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా వచ్చే భక్తుల ఆదాయంతో లాభాలు గడించారని ఆరోపించారు. వారిపై జిల్లా ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చొరవ చూపి ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆలయ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో జాతీయ రహదారి నేషనల్ హైవే అథారిటీ వారు ఎల్లమ్మ గుడి నుంచి రైల్వే గేటు సమీపంలో సర్విస్ రోడ్డు నిర్మాణం చెప్పట్టకుండ అలాగే ఉంచారని ప్రస్తుతం స్వర్ణగిరి ఆలయ నిర్మాణంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయి తరుచూ ట్రాఫిక్ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వెంటనే సర్విస్ రోడ్డు పూర్తి చేసి ప్రయాణికులకు వాహనాదారులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని,భువనగిరి సర్వీస్ రోడ్ ను బంద్ చేయకుండా వారాంతపు రోజులలో పునరుద్దించాలని డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ ట్రాప్ లో జిల్లా కలెక్టర్

- మేయర్ పీఠానికి కాంగ్రెస్ కుట్రలు
- సహకరిస్తున్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్
- పీర్జాదిగూడ మేయర్ మేయర్ జక్క ఆరోపణలు

మేడిపల్లి, జూన్ 6 (నిఘా న్యూస్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని గత ఐదు నెలలుగా కాంగ్రెస్ నాయకులు కుట్రలు, డ్రామాలు, అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కార్పోరేషన్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం, డవలప్మెంట్ పై చేసే క్రమంలో తన మీద, తనే బల నిరూపణకు వెళ్ళామన్నారు. బలనిరూపణకు వెళ్లే సమయంలో మద్దతుగా ఉన్న కార్పొరేటర్లు ప్రలోభాలకు లొంగి నాపై తప్పుడు ఫిర్యాదులు చేశారన్నారు. ఇందులో భాగంగా 2024 మే 6వ తేదీన మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు అవిశ్వాసం దరఖాస్తు పెట్టుకున్నా నన్నారు. మే 7వ తేదీన కలెక్టర్ కు మమ్మల్ని తప్పుదోవపట్టిస్తూ సంతకాలు పెట్టించుకున్నారని, కాబట్టి మా సంతకాలను పరిగణలోకి తీసుకోవద్దని ఫిర్యాదు చేశారన్నారు. కలెక్టర్ రెండు దరఖాస్తులను స్వీకరించి, పరిశీలించి జూన్ 5వ తేదీన అవిశ్వాసం పెట్టాలని ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 5వ తేదీన ఉదయం 11.00 గంటలకు పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు అవిశ్వాసం కోసం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. కానీ జిల్లా కలెక్టర్ మేయర్ పై జూన్ ఒకటవ తేదీన నమోదైన కేసు నేపథ్యంలో అవిశ్వాసం నిలుపుదల చేస్తున్నట్లు ఆర్డర్ జారీ చేశారన్నారు. అవిశ్వాసం ఎదుర్కోలేకనే, వాయిదా వేయించాలనే కుట్రలో భాగంగా ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసు పెట్టారన్నారు. కాంగ్రెస్ నాయకులకు బలము లేక గతంలో

నాపై హత్యాయత్నము, అలాగే కార్పొరేటర్ లను కిడ్నాప్ చేయుటకు ప్రయత్నము చేశారన్నారు. ఈ ఘటనపై ఘట్కేసర్ పోలీస్ స్టేషన్లో కేసు పెండింగ్ లో ఉందన్నారు. అవిశ్వాసం ఆపాలని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారని కానీ ఈ ప్రక్రియ ఆపలేమని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. కానీ ఎలాగైనా అవిశ్వాసం అడ్డుకోవాలని చివరి ప్రయత్నంగా పోలీస్ స్టేషన్లో తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. ప్రాథమిక హక్కుకు భంగం కలిగిస్తూ, మున్సిపల్ యాక్టు క్లాజ్ 10(1) పేజీ నంబర్ 416కి విరుద్ధంగా మేడ్చల్ జిల్లా కలెక్టర్ తనకు లేని అధికారాలను కల్పించుకొని అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి ఆర్డర్ జారీ చేశారు బాధ్యతలు కలిగిన కలెక్టర్ ఇలా చేయడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ట్రాప్ లో పడి కలెక్టర్ కూడా చట్టవిరుద్ధమైన ఆర్డర్ జారీ చేయడం ఎందుకు ..? ప్రజాస్వామ్యంలో ఇలా చేయడం మంచి పరిణామం కాదన్నారు.

మంత్రిగారు... ఆసుపత్రులపై ఓ కన్నేయండి

వైద్య సేవలు మెరుగుపడ్డా సిబ్బంది సేవలు మెరుగుపడట్లేదు

భైంసా ఆసుపత్రిలో రోగిని పిల్లలే స్ట్రేచర్ పై తీసుకెళ్లిన వైనం

నిర్మల్/భైంసా, జూన్ 6 (నిఘా న్యూస్): ఏరియా ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడినా, సిబ్బంది సేవలు మాత్రం మెరుగుపడట్లేదు. ముధోల్ నియోజకవర్గంతో పాటు, మహారాష్ట్ర రోగులు సైతం ఎందరో ఇక్కడికి

వచ్చి చికిత్స పొందుతారు. ఇక్కడ వైద్యసేవలు మెరుగుపడినా చికిత్స కోసం వచ్చే రోగుల విషయంలో సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదంటూ విమర్శలు వస్తున్నాయి. సిబ్బంది యూనిఫామ్ ధరించక పోవడం, సమయ పాలన పాటించక పోవడం లాంటివి ప్రతి నిత్యం చూస్తూనే ఉన్నామంటూ పలువురు వాపోతున్నారు. ఆరోగ్య శ్రీ వార్డులో లోకేశ్వరం మండలానికి చెందిన ఓ మహిళ నాలుగు

రోజుల క్రితం అడ్మిట్ కాగా, డ్రెస్సింగ్ నిమిత్తం ఫస్ట్ ఫ్లోర్ నుండి గ్రౌండ్ ఫ్లోర్ కు తీసుకెళ్లేందుకు సిబ్బంది లేకపోవడంతో, చేసేదిమి లేక రోగి కుటుంబీకులే(పిల్లలు) స్ట్రేచర్ పై నానా ఇబ్బందులతో డ్రెస్సింగ్ రూమ్ కి తీసుకెళ్లమని కుటుంబీకులు వాపోయారు. ఇందులో ఓ పిల్లవాడి కాలుకు గాయమైనా గత్యంతరం లేక తీసుక వెళ్లాల్సి వచ్చిందని వాపోయారు.

డిగ్రీ కళాశాల స్థలం కబ్జా

ఐదు ఎకరాల 10 గుంటలకు గానూ, నాలుగు ఎకరాలకు మించి లేదని ఆరోపణలు

కబ్జాల కోసమే కళాశాల ప్రహరీ గోడ కూల్చివేత..!

కళాశాల ప్రహరీని వెంటనే పునర్నిర్మించాలి

బిఎస్పీ, బిఎస్ఎఫ్ నేతల డిమాండ్

వనపర్తి, జూన్ 6(నిఘా న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ సమీపంలో వున్న సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రహరీ గోడ కూలిపోయిన ప్రదేశాన్ని గురువారం బీఎస్పీ, బిఎస్ఎఫ్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ సహాయ కార్యదర్శి సి. కళ్యాణ్, బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే. రామకృష్ణలు మాట్లాడుతూ కళాశాల ప్రహరీ గోడ నిర్మించిన అతి తక్కువ సమయంలోనే కూలిపోవడం చాలా దౌర్భాగ్యమైన పరిస్థితి అని అన్నారు. అదే విధంగా కళాశాల భూమి ఐదు ఎకరాల 10 గుంటలకు గానూ ప్రస్తుతం నాలుగు ఎకరాలకు మించి లేదని ఆరోపణలు ఉన్నాయని, నిర్మించే క్రమంలోనే వాస్తు దోషం అనే పేరుతో కోట్ల విలువ చేసే సుమారు ఎకరం స్థలం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం చాలా బాధాకరమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని ముఖ్య నేతలు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కుమ్మక్కై కళాశాల భూమి తక్కువగా ఉందని ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కళాశాల నిర్మించే క్రమంలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే దౌర్భాగ్యమైన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాంపౌండ్ వాల్ కు సంబంధించిన బిల్లులు సైతం రెండేళ్ల కిందనే మంజూరైనట్లు ఆరోపణలు కూడా ఉన్నాయన్నారు. ఈ ప్రహరీ నిర్మాణంలో కాంట్రాక్టర్, అధికారులపై ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే కూలిన ప్రహరీ గోడ నిర్మాణాన్ని సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో విచారించి కాంట్రాక్టర్, అధికారుల పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నాయకులు మధు, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వాక్సన్ యూనివర్సిటీలో డెత్ మిస్టరీ

- యూవర్శిటీ గార్డెన్ వర్కర్ డ్యూటీలో అదృశ్యం
- గంగాకత్వ వాగులో శవంగా లభ్యం
- నాలుగు రోజులుగా కుటుంబ సభ్యుల ఆందోళన
- యూనివర్సిటీ యాజమాన్యంపై అనుమానం

సంగారెడ్డి, జూన్ 6(నిఘా న్యూస్): రోజంతా కష్టం చేస్తేనే కుటుంబం గడువదదు. పనికి పోయిన భర్త పని దిగి ఇంటికి వస్తాడని ఎదురు చూస్తుంది. డ్యూటీకి పోయిన భర్త ఇంటికి రాక పోయే సరికి కుటుంబంలో నిత్యం అలజడి. పేరుకే మహా విద్యాలయం అందులో అగోర కథలే అల్లుకొని ఉండటం ఓ విషేషం. వివరాల్లోకి వెళ్లితే కోంకోల్ జాతీయ రహదారి పక్కనే వాక్సన్ యూనివర్సిటి 15ఏండ్లు గడిచిన అక్కడ పనిచేసే కార్మికులకు రక్షణ లేదని ఆరోపణలు దండిగా ఉన్నాయి. పేరుకే ఇంటర్నేషనల్ యూనివర్సిటీ పేరు ఇందులో ఇప్పటికే ఛాల మంది అదృశ్యం ఐన సంఘటనలు చోటు చేసుకోవడం విశేషం. యూనివర్సిటీలో నాల్గు సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికునిగా సంగమేశ్వర్ పని చేస్తున్నారు. మంగళ వారం యధ విధిగా గార్డెన్ వర్కర్ డ్యూటీలో చేరారు. డ్యూటీ ఇన్ కార్డులో పంచ్ చేశారు. డ్యూటీ సమయం ముగిసిన సంగమేశ్వర్ ఇంటికి రాక పోవడంతో అతని భార్య యూనివర్సిటీ అధికారులు అడిగి తెలుసుకొన్నారు. యాజమాన్యం పోంతన లేని సమాధానాలు తెలువటంతో గట్టిగా విమర్శించారు. మరుసటి రోజు నుంచి నా భర్త ఆచూకీ తెలుపాలని ప్రాదేయ పడింది. ఐన యాజమాన్యం సరైన సమాచారం తెలుపక పోవడంతో కాలేజీ ముందు బంధువులతో నిరసన చేపట్టి సంగమేశ్వర్ అప్పగించాలని కోరారు. మూడు రోజులుగా అందోళన చేస్తున్న యాజమాన్యం పట్టించు కొక పోవడంతో బుధవారం కాలేజీ డైరెక్టర్ వర్మపై దాడికి దిగారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ముమ్మరం చేశారు.గురువారం సాయంత్రం జగిలాలను తెప్పించి కాలేజీ జెల్లెడ పట్టారు. కాలేజి సీసీ పుటేజిలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాయంత్రం సమయంలో సదాశివ పేట మండల పరిధిలో గంగా కత్వ కాలువలో శవంగా ఉండటాన్ని గమనించారు. కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. కుటుంబ సభ్యులు శవాన్ని గుర్తించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకొన్నారు. అసలు కథ ఇక్కడే ఉందని కుటుంబ సభ్యులు తెలుపు తున్నారు. సంగమేశ్వర్ వాక్సస్ కాలేజీ డ్యూటీలో మిస్సింగ్ అవుతే గంగాకత్వ కాలువలోకి శుభంగా ఎలా వచ్చారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

యాజమాన్యం తప్పించు కొనుటకు ప్రయత్నంలో భాగంగా శవాన్ని అక్కడి నుంచి తప్పించారనేది బంధువులు పేర్కొన్నారు. యాజమాన్యంపై కేసు నమోదు చేసి తమకు న్యాయం చేయాలని బంధువులు కోరారు.

డీఎస్పీ సత్తయ్య బాధితుల ఇచిన పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలు పేట్టమని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం గంగాకత్వ కాలువ సంగమేశ్వర శవన్ని గుర్తించామని పోస్టు మాస్టర్ చేసి కుటుంబ సభ్యులకు అప్పజగిస్తామని తెలిపారు. పోస్టు మార్టం రిపోర్టు రాగానే తగిన చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.

బాబు హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

పాడేరులో విజయోత్సవ వేడుకలను నిర్వహించిన మర్ల మణి

పాడేరు, జూన్6 (నిఘా న్యూస్): ఆంధ్ర ప్రదేశ్లో తెలుగుదేశం ప్రభంజనం సృష్టించి వైసీపీని మట్టి కరిపించిన చంద్రబాబు నాయుడును పాడేరు జడ్పీ చైర్మన్ వనజంగి కాంతమ్మ మాజీ ఎంపీపీ బుర్ర విజయ రాణి, రాష్ట్ర తెలుగు నాడు రేట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మర్ల మణి అభినందించారు. ఈ సందర్భంగా గురువారం తెలుగుదేశం అభిమానులు కార్యకర్తల సమక్షంలో విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆంధ్ర రాష్ట్రం మళ్ళీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తపరిచారు. ఆంధ్ర ప్రజల జీవన ప్రమాణాలను అదః పాతాళానికి తొక్కిన వైసీపీకి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని వారు పేర్కొన్నారు. తెలుగుదేశం విజయం కోసం కృషిచేసిన కార్యకర్తలు నేతలకు సముచితమైన స్థానం లభిస్తుందని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్ల మణి ఆశాభావం వ్యక్తపరిచారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com